


# మధుసంతకాలతో....

ఫణికుమారి. డి.



ఏదో మెత్తగా శబ్దం- గాజులు, కాలిమువ్వలు మృదువుగా మ్రోగినట్లు! అంతలోనే ఎవరో ప్రేమగా పిలుస్తున్న భావన. అప్పటికే స్నానం పూర్తి అయ్యింది. ఏదో మనసుకి నచ్చిన ఆలోచనతో అలా ఉండిపోయింది. షవర్ ఆపింది. గోరువెచ్చని జల్లులు అందాలు దూరం అయ్యాయని ఉడుక్కుంటూ మాయమయ్యాయి. గబగబా టవల్‌తో తుడుచుకుని డ్రస్సింగ్ రూమ్‌లోకి వెళ్ళి డ్రస్ చేసుకుని హాల్లోకి వచ్చింది సౌజన్య.

ఎదురుగా.. కంచి పట్టుచీర చుట్టుకుని హుందాగా నిలబడిన కస్తూరి చేతిలో పూలసజ్జ, గుడికి బయలుదేరినట్లుంది. సరిగ్గా వారం రోజుల క్రిందటే పరిచయం కూడా! పై పోర్షన్ కొనేసుకుని గృహప్రవేశం చేసారు. సొంత ఇంటి ఆనందం కన్పిస్తోంది ఆ కన్నుల్లో! మృదుభాషిణి. నల్లగా ఉన్నా అందమైన ముఖం, మత్తుగొలిపే కళ్ళు, ఇంద్రియాలకు మత్తుగొలిపే ఆకర్షణ బోలెడంత ఉన్నట్లుంటుంది.

''అక్కా! ఏమిటట ఈరోజు విశేషం. అంత

సేపా స్నానం గదిలో! ఎంత మయిమరపు. పిలిస్తే పలకవు. పైగా మధురమైన పాటలు కూడా దంచేస్తున్నావ్!'' అంది కస్తూరి.

ముసి ముసి నవ్వులు.. మనసులోనే నవ్వుకుంది సౌజన్య.

కస్తూరి పరీక్షగా చూస్తోంది.

సౌజన్య ముఖం కొత్త అందాలతో తళుక్కుమంటోంది. సొగసులొలుకు శిరోజాలు మరింత నల్లగా కన్పిస్తున్నాయ్! నడుం చుట్టూ అందంగా చుట్టుకున్న చీర అంచులు నేలకు జీరాడుతున్నాయ్! మోకాళ్ళ దిగువదాకా పమిట జారి ఉన్నది. ఆకర్షణీయంగా మెరుస్తున్న కళ్ళు, ఎప్పుడూ ఏదో మృదువైన సుగంధపు గుబాళింపు, స్త్రీత్వానికి అందమైన అలంకరణలు అక్కర్లేదు. సహజ సౌందర్యం సౌజన్యకే సొంతం! ఆ ముఖంలోని కోమలత్వం ఒక్కసారైనా ముద్దు పెట్టుకోవాలనిపించేలా చేస్తుందే! ఈ మాట మనసులో అనుకున్నాను అనుకుంది కస్తూరి. కానీ అది పెదవి దాటి బయటకు వచ్చేసింది.

''ఏం! కస్తూరి మరిదిగారికి ఇవ్వవలసినవి ఎవరికో ఇస్తానంటావే!'' అంది నవ్వుతూ సౌజన్య. రాలిన ముత్యాలు రాలినట్లే మాయమవుతున్నాయ్!

కొద్దిగా ఉలికిపాటు. అంతలోనే సిగ్గుదొంతర ముడుచుకుపోయింది కస్తూరి.

''ఎంత సేపయ్యింది కసూర్తి నువ్వొచ్చి'' అడిగింది సౌజన్య.

''నలభై నిముషాలు. నీ ఫొటో ఆల్బం చూసాను. అబ్బ! ఎంత అద్భుతంగా ఉంది. అవునుగాని మీకు పెళ్ళయి ఎంత కాలం అయింది!'' అడిగింది కస్తూరి.

''సరిగ్గా 18 సంవత్సరాలు'' కొద్దిగా నవ్వు సిగ్గు కలిపి చెప్పింది సౌజన్య.

''అబ్బా! ఈ జీవితం నీకు రొటీన్‌గా బోర్ కొట్టటం లేదా!'' అడిగింది కస్తూరి సౌజన్యను పరీక్షగా చూస్తూ.

''ఓహ్! బోరా! సమయం చాలక చస్తుంటే!'' అంది కనులు మూసి తెరుస్తూ!

''ఔను! బాత్‌రూమ్‌లో ఏమిటి ఆలోచిస్తున్నావ్! చెప్పవూ'' అంది పూలసజ్జ టీపాయ్‌మీద పెట్టి సోఫాలో కూర్చుంటూ!

''నా మనసు నాతో చెప్పిన మాటలు నా చెవికే వినబడలేదే! నీకెలా చెప్పాలి'' అంది సౌజన్య ప్రక్కన కూర్చుంటూ!

చిరుగాలి, వెన్నెల, వసంతం ముచ్చటించుకున్నట్లుంది. ఎవరి భావాలు వాళ్ళవి. అర్థం అయిన విషయాలు కొన్ని, అర్థం కానివి బోలెడు ఉన్నాయి. అర్థం అయినవి ఎంతవరకూ నిజమా అని ఆలోచిస్తూ, అర్థంకాని వాటి గురించి అడిగితే ప్రకృతి సమాధానం చెప్పలేనప్పుడు.

''రొటీన్ లైఫ్ ఎందుకు బోర్‌గా అన్పించటం లేదో చెప్పక్కా! పెళ్ళయి 18 సంవత్సరాలైనా అరవిరిసిన మందారంలా, ముద్దగా కురుస్తున్న మంచులా స్వేచ్ఛగా, ఆనందంగా ఎలా నవ్వగలుగుతున్నావ్? రెండేళ్ళకే మా వారికి నేను బోర్ అట. కాలక్షేపంకోసం ఫ్రెండ్స్‌తో తిరిగి ఎప్పుడో అర్ధరాత్రి ఇంటికి చేరి, తింటే తింటారు లేకపోతే అలా నిద్రలోకి జారిపోతారు'' అంది కస్తూరి.

''అసలు జీవితం చాలా చిన్నది. అందులో యవ్వనం ఇంకా చిన్నది. అది సుఖమయం చేసుకోవాల్సిన బాధ్యత భార్యాభర్తలిద్దరిదీనూ! అసలు బోర్ ఏమిటి? అది తెలియనే తెలియదు. నాకు మా వారికి కూడా!'' అంది సౌజన్య.

''అక్కా! నువ్వు టి.వి. కూడా పెద్దగా చూసినట్లు కన్పించవు. సమయం ఎలా గడుస్తుందో!'' అడిగింది కస్తూరి.

''ఎన్ని పుస్తకాలున్నాయో! ఎన్ని పత్రికలున్నాయో. అన్నీ వరుసగా చదివేస్తుంటే అసలు తీరిక ఎక్కడిదిట!'' అంది సౌజన్య.

''మీ వారితో నువ్వు కలిసి ఉండేప్పటి సంగతులు చెప్పక్కా! నాకూ ఏమైనా ఉపయోగం ఉంటుందేమో'' అడిగింది కస్తూరి.


''ఎక్కువ సమయం ఇద్దరం కలిసి ఉంటాం! ఎప్పుడూ ఏదో ఒక సబ్జెక్ట్ గురించి డిస్కస్ చేస్తాం. నా మనసులోని భావాలను అప్పుడు బయటకు చెబుతాను. వారూ అలాగే చేస్తుంటారు. ఆయనకు అనుగుణంగా నేను. నాకు అనుగుణంగా ఆయన ఉండటానికి అంతకంటే అవకాశం ఉండదేమో!'' అంది సౌజన్య.

''అది సరే బావుంది. మీ వివాహం జరిగి 18 సంవత్సరాలు. ఇంకా నీ అందాలు ఆయన్ని చిత్తు చేస్తూనే ఉంటాయా లేక బయట వెతుక్కుంటారా?'' అడిగింది కస్తూరి.

## సరదా

**ఎప్పుడూ షూటింగ్‌లతో బిజీగా ఉండే తారలు ఏ చిన్న అవకాశం దొరికినా సరదాగా గడపాలనుకుంటారు. ఇలా సరదాగా గడపడం వారికెంతో ఆనందాన్ని, కెరీర్‌లో కొత్త ఉత్సాహాన్నిస్తుంది. అందాలతార అంకిత సెలవులన్నిటినీ ముంబయ్‌లో గడపాలనుకుంటోంది. లండన్‌లో షూటింగ్స్ బిజీలో ఉన్న అంకిత ఫ్రెండ్స్‌తో కలిపి ఎంజాయ్ చేయడానికి తానెంతో ఇంట్రెస్ట్ చూపిస్తానంటోంది. అవకాశాల విషయంలో మిగిలిన తారలతో పోలిస్తే ఫర్వాలేదనుకుంటున్న అంకిత ఈ సెలవుల అనంతరం మరో బిగ్ హిట్ కోసం ఎదురుచూస్తోంది.**






''గుడ్ కొశ్చన్! ఒక్క నిముషం కూర్చో! కాఫీ చేస్తాను!'' అంటూ కిచెన్‌లోకి వెళ్ళింది సౌజన్య.

గుడికి వెళ్ళాల్సిన భక్తికార్యం వాయిదా పడినందుకు కృష్ణభగవానునికి మనసులోనే క్షమాపణలు తెలిపి, 'అక్క చెప్పే విషయాలు తనకి ఉపయోగపడితే! తన భర్త మారితే ఎంత బావుంటుందో' అని ఆలోచిస్తూ ఉండిపోయింది కస్తూరి.

''ఏమిటలా కూర్చునే నిద్రలోకి జారుకున్నావ్!'' అన్న సౌజన్య గొంతు విన్పించి కన్నులు తెరిచింది కస్తూరి.

ఎదురుగా సౌజన్య రెండు చేతుల్లో రెండు కప్పులు..అందులోంచి పొగలు కక్కుతున్న కాఫీ మంచి వాసన వేస్తుంది.

ఓ కప్పు కస్తూరికి అందించి సోఫాలో కూర్చుని చెప్పటం ప్రారంభించింది సౌజన్య.

''మనం మధుసంతకాలకు దూరం అవ్వకుండా ప్రయత్నించాలి. అంటే! రోజు రోజుకి వారికి వంటల్లోగానీ, శరీరంలోగాని కొత్త రుచులు చూపించగలగాలి. మావారూ తక్కువేం కాదు. నా తెలియనితనం, అమాయకత్వం కొంతవరకూ ఆయన్ని కట్టిపడేసింది. ఆయనకు కొంతమంది స్నేహితులున్నారు. వారి మాటలకు, చేష్టలకు ఎంతో ఆనందం పొందేవారు. నా దగ్గర కంటే వాళ్ళ దగ్గరే కాలం గడపడానికి ఇష్టపడేవారు. ఆయన్ని ఇప్పటి స్థితిలో చూస్తానని అనుకోలేదు కూడా! ఈ స్థితికి తీసుకురావడానికి చాలా చాలా కష్టపడవలసి వచ్చింది.

''వెరీ ఇంటరెస్టింగ్ చెప్పక్కా! చెప్పు!'' అంది కాఫీ సిప్ చేస్తున్న కస్తూరి.

''కొన్ని అద్భుతమైన రాత్రుల గురించి చెప్పబోతున్నాను. ఆవేశపడకే! అసలే మీ ఆయన బెంగుళూరు వెళ్ళాడన్నావ్!'' అంది సౌజన్య.

''అంత మోహావేశాలకు లోనైతే, నిన్ను కౌగలించుకుని పడుకుంటాలే!'' అంది కస్తూరి నవ్వేస్తూ!

★ ★ ★

ఆ రోజెందుకో చాలా ఆనందం కన్పించింది చందూ ముఖంలో! చాలా అల్లరిగా ఉంది ప్రవర్తన. ఆ హుషారు చూసి అడిగింది సౌజన్య.

''ఏమండీ! ఈరోజు సంతకాలు పెడతారా?''

చందూకి అర్థమయింది. కళ్ళు ఎగరవేసి మనోహరంగా నవ్వాడు.

ఆ నవ్వులంటే సౌజన్యకు చాలా ఇష్టం.

వచ్చేదా అన్నట్లు చూసింది చిలిపి కళ్ళతో!

త్వరగా రా అన్నట్లు కళ్ళతోనే చెప్పాడు చందూ.

పనులన్నీ ముగించుకుని ప్రేమసామ్రాజ్యంలోకి అడుగుపెట్టింది సౌజన్య.

సౌజన్యకు ఆ బెడ్‌రూమ్ అంటే ఎంతో ఇష్టం. ఆమె కలలు తీరేది అక్కడే! భరించలేని విరహావేదనకు అంతం కూడా అక్కడే! రెండు హృదయాల స్పందనల సందడులు, గూడుకట్టుకున్న ఆలోచనల చప్పట్లు, ఊహల సవ్వడులు, ఊసులాడుకునే కన్నులు, ప్రతి రాత్రి కొత్తగా మనకెందుకింత మైమరపు ఈ సంగతుల కోసం ఆత్రం ఎందుకో! కనుల ఊసులాట అది. కన్నులను వారిస్తూ! పెదవులు చిరునవ్వులు ఆపి వాటి పని ప్రారంభిస్తాయ్! అంతా అదో మైకం! ఎంతో హాయిగా!

మంచం మీద కూర్చున్న చందూ చదువుతున్న పుస్తకం పక్కన పెట్టి సౌజన్యను తదేకంగా చూస్తున్నాడు.

చేతిలో మల్లెపూల చెండు..మరో చేతిలో వాటర్ బాటిల్. మంచం ప్రక్కనే ఉన్న టీపాయ్ మీద ఉంచి డోర్ లాక్ చేసి వచ్చింది.

చందూ పూలు తలలో కుక్కుతూ అంటున్నాడు, ''రోజూ ఈ టైమలో ఈ గదిలో పూలు పెట్టించుకుంటావెందుకు?'' అని.

''ఈ పూలు సాయంత్రమే విచ్చుకున్నవి. మాలకట్టి, నీళ్ళు చిలకరించి బాక్స్‌లో వేసి మూతిపెట్టి ఉంచి మీ చేతుల మీదుగా అవి నా తలలోకి చేరితే ఆ పువ్వుల పరిమళం అంతా మీకే సొంతం అన్నట్లు నాకు అన్పిస్తుంది!''

భార్యవైపు ప్రేమగా చూసాడు చందూ.

''ఏమండీ! ఎందుకు మీరంటే ఇంత పిచ్చి ప్రేమ నాకు! అది రోజురోజుకీ ఎక్కువ అయిపోతుంది కూడా!''

## జస్ట్ ఫర్ ఛేంజ్

**కొంతమంది తారల్ని కొంతమంది పక్కనే చూడాలని ఉంటుంది. అలాంటిది వివేక్ ఒబేరాయ్ పక్కన ఎక్కువగా ఎవరిని చూడాలనుకుంటారు? ఇంకెవరిని ఐస్‌నే అంటారా? ఆగండాగండి. అయితే జస్ట్ ఫర్ ఛేంజ్. వివేక్‌తో కలిసి నటించే ఆఫర్ కొట్టేసింది సొట్టబుగ్గల సుందరి ప్రీతిజింతా. విశాల్ భరద్వాజ్ కొత్త చిత్రం 'మంత్ర'లో ప్రీతీ వివేక్ సరసన నటిస్తోంది. ఈ సంగతి గురించే అంతా చర్చించుకుంటున్నారు.**



అతను దగ్గరకు తీసుకున్నాడు. అతని చేతులు ఇప్పుడు ఆమె నడుం చుట్టూ! ఆ చేతుల్లో ఏం శక్తి దాగి ఉందో కానీ అరికాలి నుండి బయలుదేరిన ప్రకంపనలు శరీరం అంతా వ్యాపించాయి. గుండెల్లో ఝల్లుమన్న భావన. ఏవో సందేశాలు అనురాగ సంకేతాలు.

ఉంగరాల జుత్తు, ఆకర్షణీయమైన ముఖం, అందమైన విగ్రహం చందూ సొంతం.

కళ్ళలో కాంతి, ఆకర్షణ అసలు ఆమె అందానికే ఓ చిహ్నంలా ఉంది.

ఆమె శరీరం అంతా అతన్ని తాకేలా! ఆమె హృదయ సీమ అతన్ని ఆహ్వానించేలా ముఖమతని ముఖాన్ని చేర్చి బుగ్గకు బుగ్గను చేర్చి నెమ్మదిగా అతనిపై వాలింది.

వాళ్ళనే ఆధారంగా చేసుకుని తీవ్రంగా, వేగంగా భూమి తిరుగుతుందా అన్పించేలా ఒకరిమీద ఒకరు దృష్టి కేంద్రీకరించి చూస్తున్నారు. అప్పుడు వాళ్ళిద్దరూ ఒకరినొకరు పెనవేసుకుపోయారు. రెండు శరీరాలు విడదీయలేనంతగా కలిసిపోయాయా అన్పించేలా ఉన్నారు.

హోదాను, సిగ్గును, అభిమానాన్ని, జీవితపు అర్థాన్ని, పరమార్థాన్ని మార్చివేసే క్షణం ఇదే!

యుద్ధం.

మృదువుగా ఆమె యదభాగాల మధ్య చుంబించాడు. అక్కడొక చిహ్నం ఏర్పడేలా మృదువుగా!

మృదువుగా అతన్ని లాలిస్తూ ప్రేమిస్తూ దువ్వుతోంది ఆమె.

ప్రస్తుతం ఆమెలోని ప్రాణం, ఉనికి, జీవితం, పని, రక్తం యొక్క చలనం హృదయ స్పందన మేళవించుకుని అతనిపై మరింత ప్రేమ.

''నన్ను దగ్గరగా అదిమి పట్టుకో!'' అంటోంది.

అతనలానే చేసాడు. ''మనం ఇద్దరం ఇలానే కలిసి ఉండిపోతే!'' అంది.

ఆమె కౌగిలిలో అతను ప్రశాంతంగా, హాయిగా నిద్రపోయాడు. బలిష్టమైన అతని భుజాలను నిమురుతోందామె.

స్పందనలు, ఆరాటాలు, అద్భుతాలు క్రమక్రమంగా మాయం అవుతూ వచ్చాయి. ఇదివరకటిలా ఆయనంత ఉత్సాహం చూపించటం లేదు. ఏదో బలమైన కారణం ఉండే ఉంటుంది అనుకున్నాను.

నిలదీసి అడగలేదు. అలా అడిగితే సమాధానాలు సరియైనవి చెప్పరు మగవాళ్ళు.

నేనే వేట ప్రారంభించాను. ఆయన గురించి తెలుసుకోవటం మొదలైంది. కొంతమంది స్నేహితురాళ్ళు ఉన్నారు. అది నాకు తెలుసు. వాళ్ళలో ఎవరైనా ఈయన హృదయాన్ని కొల్లగొట్టారేమో అన్న ఆలోచన ప్రారంభమైంది.


ఆయన రాసుకునే డైరీ ఎవ్వరూ ముట్టుకోరు.

నాకు మాత్రం దాన్ని చదవటం తప్పదనిపించింది.

ముందు నా గురించే రాశారు. నా మంచితనాన్ని, నామీద ఉన్న ప్రేమని, నేను ఇచ్చిన ఆనందాన్ని అద్భుతంగా పొడుగుతూ రాసారు. కానీ ఆయనకు కావలసింది కొత్తదనం. ఎక్కడో ఓ స్నేహితురాల్లో కన్పించింది. అది భార్యలో చూడాలన్న ఆశ కూడా! నన్ను స్పృశించినప్పుడు నేను మౌనంగా ఒదిగి ఒదిగి ఉండిపోతానట. అది ఆయనకు ఒకప్పుడు ఇష్టమైనదే! కానీ స్నేహితురాలు కొన్ని సంగతులు సిగ్గువిడిచి చెప్పిందట. అంత దాకా వారిద్దరి సన్నిహితత్వం ఎందుకొచ్చిందో కూడా రాసారు. సిగ్గు ఒదిలేసి ఆమె చెప్పుకునే కారణాలు ఆమెకు ఉన్నాయి! వినడానికి ఈయన కారణం ఈయనకి ఉన్నాయ్! అలా అని ఆమెతో ఆయనకి అటువంటి సంబంధాలు పెరుగుతాయని అన్పించలేదు. కాని ఆయనలో ఏదో అసంతృప్తి దానివల్ల నాకు బాధ, గుండెల్లో భయమూనూ!

డైరీ చదివిన కొన్ని రోజుల తర్వాత రాత్రి నన్ను ఆయన కోరుకునే విధంగా ఉండగలిగిన రాత్రి!

అలా ఉండడానికి నేను ఎంతగా ప్రాక్టీస్ చెయ్యవలసి వచ్చిందో! ఏ డ్రామాలోనో, సినిమాలోనో యాక్ట్ చేస్తున్నంత ఫీలింగ్ కూడా!



## ఇమేజ్

**అలనాటి తారలు కొన్ని పాత్రలు చేయడానికి వెనుకాడేవారు. అలాంటిది ఇపుడు అన్ని పాత్రలు చేయడానికి సిద్ధమవుతున్నారు ఈనాటితారలు. సుస్మితాసేన్ ఇప్పుడు ఇతర తారల్లాగే ఓ వేశ్యపాత్ర పోషించడానికి సై అంది. కల్పనా లాజ్మీ కొత్త చిత్రం 'ది పోస్ట్‌మేన్'లో ఆమె ఇలా కన్పించనుంది. డెహ్రాడూన్‌లో 45రోజుల పాటు జరిగే భారీ షెడ్యూల్‌లో ఆమె బిజీగా ఉంది. పోస్ట్‌మెన్ పాత్రలో కరణ్‌నాథ్ కన్పిస్తున్న ఈ చిత్రం ఆమెకి ఎలాంటి పేరు తెస్తుందో చూడాలి. సెక్సీగా నటించడానికి ఇపుడామె ఎంతో ప్రయాసపడుతోంది. ఈ ప్రయాసకి తగిన ఫలితం లభిస్తుందో లేదో చూద్దాం. లెటజ్ వెయిట్ అండ్ సీ.**

రవికె, గాజులు ఒకే కలర్, చెవులకు వ్రేలాడే పోగులకు బదులు రింగులు. మెడలో ముత్యాలహారం. అంగా, చీర పలుచగా పొగ మేఘం ఉన్నట్లుండి విడిపోయి అవతలి దృశ్యాన్ని చూపించినంత పలుచగా!

చూపుడువ్రేలు, చిటికెన వ్రేలు.. వెన్నెముక.. చెంప, కనుబొమలు, పెదవులు కావలసిన దానికంటే ఎక్కువ అందంగా కన్పిస్తున్నాయిప్పుడు.


సౌందర్యంలో అంతర్లీనంగా ఉన్న సూత్రాలను గురించి శాస్త్రపరంగా తెలుసుకుని క్రొత్తభావాలు కలిగినట్లుందిప్పుడు.

అందాన్ని ఆరాధించటం, అర్థం చేసుకోవటంలో పరిజ్ఞానం ఉన్న అతడు ఇప్పుడు ఆమెలోని ప్రతి అణువులో అందాన్ని వెదికి వెదికి ఆస్వాదిస్తాడు. అతని దృష్టిలో అందాలు తరగవు పెరుగుతాయి.

సాయంత్రం ఎప్పటిలా ఆరు గంటలకే ఇంటికి వచ్చాడు చందూ అక్కడేదో అద్భుతం జరగబోతున్నట్లు! ముచ్చటగొలుపు వాతావరణం అలుముకున్నట్లుంది. తలుపు తెరిచే ఉంది. అతనిలో కొద్దిగా ఆశ్చర్యం!

ఎదురుగా వచ్చి అద్భుతంలా చూసి ఓ చిలిపి నవ్వు నవ్వి భుజం మీద చెయ్యి వేసి చేతికి మంచినీళ్ళ బాటిల్ అందించే శ్రీమతి కన్పించలేదు. సోఫా మీద ఓ కాగితం మాత్రం రెపరెపలాడుతుంది. అదీ తనకిష్టమైన గులాబి రంగు కాగితం!

అప్పుడు చూసాడు. డోర్ కర్టెన్స్‌తో సహా




అన్నీ తనకిష్టమైన రంగులే!

ఏమిటీ విచిత్రం అనుకుంటూ! గులాబి రంగు కాగితాన్ని అందుకుని చూసాడు. శ్రీమతి రాసిన అందమైన అక్షరాలు.

''ఒరేయ్ చందూ!''

వావ్ అద్భుతం! ఇదేం క్రొత్త సంబోధన అనుకుంటూ మిగిలిన పదాలను చూసాడు.

''నువ్వు నా నేస్తం. చెపితే ఒర్వవుగా! చెప్పేముందు నేనోటి అడుగుతాను. నిజం చెపుతావా? నా చందూ! నా స్నేహం, నా ప్రేమ నీకు సరిపోవటం లేదుకదూ!

ఒరేయ్ చందూ! ప్రేమించటం గొప్ప అనుభవంరా! దాన్నుంచి ఎప్పుడూ ఏదో లభిస్తూనే ఉంటుంది. అసలు ప్రేమించటం నిజం అయితే



మనసులో ఆనందం కలుగుతుంది. ఎవర్నీ ఆటపట్టాలని అన్పించదు. హృదయంలో ఓ భాగం మౌనంగా అర్థం చేసుకుంటూ పోతుంది.

మన జీవితంలో చెరిగిపోని ఒక తియ్యని స్మృతిలా నా స్నేహం, ప్రేమ నిలిచిపోవాలని అనుకుంటున్నాను. నాకు బాధగా ఉందిరా! ఇప్పుడు నీ భార్యనీ నేనే! నీ స్నేహితురాలు అమ్ములీ నేనే అయిపోయినందుకు కాదు. నీ హృదయానికి దగ్గర అయిన ఫ్రెండు ఇప్పుడు నా ప్రాణమైన చందూని అంతలా మార్చి వేసినందుకూ కాదు.

నువ్వే కాదు. నీ ఊహలే కాదు మొత్తంగా చందూగాడు నాకు సొంతం అయిపోయినందుకు (అయిపోబోతున్నందుకు) అమ్ములు బాధపడుతుందని నాకు బాధగా ఉందిరా!

మధురంగా మనసులోనే నవ్వుకున్నాడు చందూ!

సౌజన్య డైరీ చదివి ఉంటుంది. అంటే ఈ రాత్రి నుండి ఎన్ని వేల, వేల మార్పులు ఒక్కసారిగా సంభవించబోతున్నాయి.

నువ్వు ఇలా చెయ్యి అలా చెయ్యి అని అడగాలంటే! అదీ శృంగారంలో ఎంతకష్టమో! సున్నితంగా చెప్పడం కూడా కష్టమే!

అందుకే అమ్ములు అనే ఒక ఊహా సుందరిని మలిచి మనసులోని ఊహల స్నేహితురాలి గురించి ఉన్నది ఉన్నట్లు డైరీలో రాసుకుంటే! అది ఎంత పని చేసింది. నా శ్రీమతిని ఓ ఊహల సుందరిగా మార్చేసింది.

ఇకనుండి కౌగిలిలో మౌనంగా ఉండదు సౌజన్య! ముట్టుకుంటే స్వరాలు పలికిస్తుంది. మత్తుగా మూలుగుతుంది. నిట్టూరుస్తుంది. కమ్మగా అరుస్తుంది. ఆ అరుపులు నన్ను తిరిగి, తిరిగి రెచ్చగొడుతూ ఉంటే! అబ్బా! ఊహల సుందరే ఎంతో అద్భుతాన్ని అందిస్తుంటే, సౌజన్యది సామాన్యమా! సుందరీ నీకు కృతజ్ఞతలు ప్రతి రాత్రి నీకు కృతజ్ఞతలు.

అప్పుడు విన్పించింది సౌజన్య గొంతు తియ్యగా!

''ఒరేయ్ చందూ! ఇదిగో నువ్వు కోరుకున్న...

కనుల ముందు అద్భుతంలా!

సౌజన్య!

ఇప్పుడిక కస్తూరి ఊహా సుందరుడు ఈ చందురుడే అయితే, కస్తూరి భర్త ఆమె డైరీ చదివితే అతడు చందురుడు అవుతాడా? కాలమే చెప్పాలి.

☆

## సంచలనం

**సెక్స్ వర్కర్ పాత్ర నుంచి ఇప్పుడు మాదకద్రవ్యాలకి బానిస అయిన యువతిగా నటిస్తోంది నమ్రతా శిరోద్కర్. వాస్తవ్‌లో సెక్స్ వర్కర్ పాత్రని పోషించిన నమ్రతా, ఇప్పుడు చరాస్ చిత్రంలో మాదకద్రవ్యాలే లోకంగా బ్రతికే అమ్మాయిగా విభిన్నతరహా పాత్రని పోషిస్తోంది. 'అవును. ఇలాంటి పాత్ర చేయడం కొంచెం కష్టమైనా నేను చేయడానికి సిద్ధపడ్డాను. హిమాచల్‌ప్రదేశ్ చుట్టూ తిరిగే ఈ చిత్ర కథ నా తత్వానికి సరిగా సరిపోయింది' అంటోంది.**